కర్నూలు | నంద్యాల
వార్త
14 ఫిబ్రవరి 2023 మంగళవారం పేజీలు 4

## స్పందన వినతులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**- నాణ్యతతో స్పందన అర్జీలను పరిశీలించాలి : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ధరఖాస్తుల సమస్యల పరిష్కారానికి ప్రతే ్యక దృష్టిపెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం జాయింట్ కలెక్టరు టి నిశాంతితో కలిసి ధరఖాస్తులు స్వీకరించారు. డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకూడదని ధరఖాస్తులు అధికంగా వస్తున్న నేపధ్యంతో రెవిన్యూ అధికారులు ప్రతే ్యక జాగ్రత్తలు తీసుకొని నాణ్యతతో పరిశీలించి డిస్పోజ్ చేయాలన్నారు. అన్ని మండలాల్లో పెండింగ్ లో వున్న కోర్టు కేసులను నేరుగా కౌంటర్ ఫైల్ చేయకుండా జిల్లా కేంద్రంలోని పై అధికారులతో ఆమోదం తీసుకోవాలన్నారు. వార్తపత్రిల్లో ప్రచురితమయ్యే వ్యతిరేకవార్త లపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి యాక్షన్ టెక్ అండ్ రిపోర్టులు నాణ్యతతో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిఐపిఆర్ఓ జయరావును అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు బనగానపల్లె మండలానికి చెందిన నివాసి మధుసూధన్ రెడ్డి తనకు పలుకూ రులో 252 సర్వేనం.లో 1.229 హెక్టార్లు లీజుకు తీసుకున్నానని సదరు లీజు నందు స్వామినాయుడు, రామలక్ష్మి అనే వ్యక్తులు అక్రమ మైనింగ్ చేస్తున్నారని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. కొలిమిగుండ్ల మండలం బెలుం శింగవరం గ్రామానికి చెందిన నివాసి షెక్ నషిరుద్దిన్ తనకు సర్వేనం.213లో 2.16 ఎకరాలు భూమి ఉందని రెవిన్యూ అధికారులు అన్‌లైన్‌లో రెడ్‌మార్క్ వేశారని తనకు న్యాయంచేయాలని కలెక్టరును కోరారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 185 మంది ఆర్జీదారులు తమ సమస్యలపై కలెక్ట రుకు, జాయింట్ కలెక్టరుకు ధరఖాస్తులు సమర్పించారు. సంబంధిత అధికారులకు

# హర..హర మహాదేవ..!






నల్లమల్ల నడక దారులన్ని ఆ శ్రీశైల మల్లన్న వైపే.. శివయా నీచెంతకు వడివడిగా పాదయాత్రతో తరలివస్తున్నాము.అ పరమ శివుడి దర్శన బాగ్యం కోరకు తండోపా తండాలుగా శివస్వామలు తరలివస్తున్నారు. శివనామస్మరణం తోనట్టడివి దారులన్ని మారుమ్రెగుతున్నాయి.ఓంనమ:శివయా,ఓంనమ:శివయా అంటూ శివస్వాములు మంత్రం పఠిస్తూ ఇరుముడిని మల్లన్నచెంత సమర్పించి ఆ స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వందల కీలోమీటర్ల నుండి చిన్న,పెద్ద,ముసలి తదితర వయస్సులతో సంబందం లేకుండా తరలివస్తున్న భక్తులకు మార్గమధ్యలో మంచినీరు,వైద్యశిబిరాలు,అన్నదానం,చలువ పందిళ్లు,తదితర ఏర్పాట్లు దేవస్థానం ఏర్పాట్లు చేసింది.తరలివస్తున్న భక్తులతో శ్రీశైలం పురవీదులన్ని కిక్కిరిసిపోతున్నాయి.

శ్రీశైలంప్రాజెక్టు, ప్రభాతవార్త :





హంస వాహనంపై..

## ఆదిదంపతులు విహారం



మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడువ నాడైన సోమవారం శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం లోక కలా ్యణ కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు, రుద్రహోమం, చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోష కాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరపించబడుతున్నాయి.ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా సోమవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు హంస వాహనసేవ జరిపించబడింది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్స వమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో హంస వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి.తరువాత శ్రీశైలక్షేత్ర ప్రదాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత ్సవంలో కోలాటం ,చెక్కభజన, రాజబటుల వేషాలు, జాంజ్‌పథక్, జానపద పగటి వేషాలు, గోరవనృత్యం, బుట్టబోమ్మలు, తప్పేటచిందు బీరప్పడోలు, నందికోలసేవ, ధమరుకం, చిడతలు, శంఖం,పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి. గ్రామోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అదికారులు, అర్చకస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు.

• వివరాలు 2లో

## మల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాలు సమర్పణ

శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని మూడవరోజు సోమవారంనాడు సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్లకు శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి,విజయవాడ వారిచే పట్టువస్ర్తాలను సమరి ్పంచారు.ఈ సమర్పణలో బాగంగా ఆలయ రాజగోపురం వద్ద పట్ట వస్త్రాలకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి.తరువాత అ దేవస్థానం ధర్మకర్తల మండలి అద్యక్షులు కె.రాంబాబు,కార్యనిర్వహణాదికారి డి.భ్రమరాంబ,పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు,అర్చకస్వాములు,వేదపండితులు మరియు వైదిక సిబ్బంది మేళాతాళాలతో ఆలయం ప్రవేశం చేసి వేదపండింతులు, అర్చకస్వాముల మంత్రోంచ్చరణలతో వస్త్ర సమర్పణను చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న దంపతులు,వారితో పాటు మండలి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.



## మాఘమాస చివరి సోమవారం సందర్భంగా పల్లకిసేవ

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివార్లకు మాఘమాస చివరి సోమవారంను పురస్కరిం చుకుని ఆలయ పరిసరాల్లో సోమవారం వైభోపేతంగా పల్లకిసేవ నిర్వహించారు. ప్రదోషకాల ప్రతే ్యక పూజల అనంతరం స్వామి అమ్మ వార్లను పల్లకి నందు నందిమండపంలో వేంచేపుచేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ ఉమామహేశ్వర్ల ఉత్స వమూర్తులను పల్లకిలో ఉంచి పల్లకిసేవ నిర్వహించారు.అదే విధంగా పల్లకిసేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లోకనాథ్, దేవుడు, సత్యమయ్య, ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్‌బాబు తదితరులు పాల్గొనా ్నరు.



## విద్యార్థి ఆత్మహత్య..!



నంద్యాల జిల్లా పాణ్యం మండలం నెరవాడ వద్ద ఉన్న ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అజ్మతుల్లా (22) సోమవారం తెల్లవారుజామున హాస్టల్‌లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

• వివరాలు 4లో

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల .. ఏర్పాట్ల పరిశీలన జిల్లా ఎస్పీ



**మహానంది, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో జిలా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల ఏర్పాట్లలో భాగంగా ఆలయంలోని క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, ఎడ్ల పందెములకు సంబంధించిన ఏర్పాట్లను ఈఓ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం బ్రహ్మోత ్సవాల ఏర్పాట్ల సందర ్భంగా ఆలయ చైర్మన్, ఈఓతో సమీక్ష సమావేశం దేవస్థానం కార్యాలయం నందు నిర్వహించారు. శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఈఓ, చైర్మన్ స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రతే ్యక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వవచనం, స్వామివార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచి సిఐ దస్తగిరిబాబు, రూరల్ సిఐ రవీంద్ర, ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి తదితరులున్నారు.



• వివరాలు 2లో

## గోనె సంచుల గోల్‌మాల్‌లో..

# గూడుపురాణి..!

- తెర మరుగైనట్లేనా
- ఏపీఎం కల్పలతపై వచ్చిన ఆరోపణలపై.. అధికారుల్లో లేని కదలిక
- అధికారులందరూ ఒక్కటయ్యారా...
- దీని వెనక అధికార పార్టీ హస్తం ఉందా
- కోర్టును ఆశ్రయిస్తామంటున్న సర్పంచ్

రైతులకు పంపిణీ చేయాల్సిన గోనెసంచుల గోల్‌మాల్ వ్యవహారం తెరమరుగైనట్లేనా.. సంచుల వ్యవహారంలో లక్షలు చేతులు మారాయన్న ఆరోపణలు వస్తున్న కదలని అధికారగణం. ఏపీఎం కల్పలతపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టని అధికారులందరూ ఒక్కటయ్యారా.... అధికారుల అలసత్వంపై కోర్టును ఆశ్రయిస్తామంటున్న తలముడిపి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు. గోనెసంచుల గోల్‌మాల్ నిజంగా జరిగి ఉంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. దీని వెనక అధికార పార్టీ ప్రజాప్రతినిధుల హస్తం ఉందా..? మిడుతూరు మండలంలో గోనెసంచుల గోల్‌మాల్ వ్యవహారం తెరపైకి రావడంతో ఇందులో లక్షల అవినీతి జరిగిందా అంటూ అందరూ ముక్కున వేలేసుకున్నారు.

మిడుతూరు, ప్రభాతవార్త ;

# హర..హర.. మహాదేవ..!

**తరువాయి..** అదే విధంగా మల్లన్న దర్శనం భాగ్యం కోరకు గంటల తరబడి వెచి వుండాల్సి వస్తుంది. నడక దారి గుండా వచ్చే భక్తులకు కైలాస ద్వారం వద్ద భక్తులకు దేవస్థానం తరుపున రిస్క బ్యాండలను ధరింప చేయడం జరుగుతుంది. ఈ భక్తులకు వీలైన త్వరగా దర్శన బాగ్యం కల్పించేందుకు దేవస్థానం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసింది. శివభక్తులకు జ్యోతిర్ముడి ఉన్నా భక్తులకు ఇంకా రెండు రోజులపాటు నిర్దిష్ట వేళలో స్వామివార్ల ఉచిత స్పర్శదర్శన బాగ్యం కలిగే విధంగా దేవస్థానం ఏర్పాట్లు చేసింది. శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవరోజున వైభవంగా కొనసాగుతున్నాయి. భక్తులు వేకువజామునుండే అదిక సంఖ్యాలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తున్నా ్నరు. భక్తుల సౌకర్యార్థమైన నాలుగు క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం(రూ. 200/-)అతిశీఘ్రదర్శనం(రూ .500/-)శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. అలాగే కంకణాలు దరించి వచ్చిన పాదయాత్ర భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయబడింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:**
భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించబడ్డాయి. దేవస్థానం ఆదికారులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. కార్యనిర్వహణాదికారి ఎస్. లవన్న ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆర్జితసేవ క్యూలైన్లను ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**క్యూలైన్లలో అల్పాహారం:**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా క్యూకాంప్లేక్స్ లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఉదయం వేళలలో పాలు కూడా అందజేయబడ్డాయి.

**అన్నప్రసాద వితరణ:**
భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి 03.30 గంటల వరకు అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతున్నాయి.

**శివదీక్షా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు:** శివదీక్షా భక్తుల ప్రత్యేక క్యూలైన్ చంద్రవతి కల్యాణమండపం నుంచి ప్రారంభమవుతుంది. పాతళగంగ మార్గములోని శివదీక్షా శిబిరాలలో 15రోజుల పాటు అనగా ఫిబ్రవరి 9 వ తేది నుండి జ్యోతిర్ముడి సమర్పణకు ఏర్పాటు చేయబడ్డాయి. 23 వరకు దీక్షా భక్తులు జ్యోతిర్ముడిని సమర్పించవచ్చు.

**లడ్డుప్రసాదాలు:**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 15 కౌంటర్ల ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి. రద్దీని బట్టి మరో 5 అదనపు కౌంటర్లు కూడా ఏర్పాటు చేయబడుతున్నాయి.

## నిఘా కెమెరాలు, సెక్యూరిటీ బందోబస్తు ఉన్నా దొంగతనాలు

**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో వందనా బ్రదర్స్‌లో సోమవారం రూ.2 లక్షల విలువైన గోల్డ్ చైన్ చాకచక్యంగా ఓ వ్యక్తి దొంగతనం చేశాడు. పట్టణంలోని చందనబ్రదర్స్‌లో అడుగడుగునా సిసి కెమెరాలున్నాయి. బందోబస్తు, సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం కాపలాకాస్తూనే ఉంటారు. అయినా షాపులోకి వచ్చిన ఓ ఆగంతకుడు బంగారు నగల సెక్షన్‌లోకి వెళ్లి నగలు చూపించమని అడిగాడు. ఆ సమయంలో చాకచక్యంగా ఓరిజినల్ నగను రూ.2 లక్షల విలువగల గోల్డ్‌చైన్ కాజేసి నకిలీవి ఆ స్థానంలో ఉంచాడు. చివరికి కనుగొనిన సిబ్బంది దొంగతనం జరిగిందన్న విషయాన్ని బయటపడింది. దీంతో సిబ్బంది రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. సిఐ ప్రభాకర్‌రెడ్డి సిసి పుటేజిని పరిశీలించారు. నిందితుడి అసూకి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ సిసి కెమెరాలు ఉండడం వల్ల నిందితులు తప్పించుకోలేరని గాలించెందుకు ప్రతే ్యక బృందాలు ఏర్పాటు చేస్తున ్నట్లు ఆయన తెలిపారు.

## మద్యహ్నాన బోజన తీరును తనికి చేసిన

**కోవెలకుంట్ల, పిబ్రవరి 13, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని యల్‌యం కాంపౌండులో నడుస్తున్న స్పెషల్ పాఠశాలను యంపిడిఓ మహమ్మద్‌దౌలా, తహాశీలుదారు పుష్పకుమారిలు అకస్మికంగా చెక్ చేశారు అక్కడ ఉన్న విద్యార్థులతో వారు పాఠశాలల్లో విద్య బోదన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే సమయంలో అక్కడ ఏర్పాట్టు చేసిన మద్యహ్నాన బోజనము వారు చెక్ చేశారు. సోమవారమురోజున నిబందన ప్రకారము మెనునూ పాటించారా అలాగే వండిన పంటలు రుచికరముగా ఉన్నాయా లేదా అనే వాటిని పరిశీలించారు. అలాగే నిబందనలు అనుసరించి కోడిగ్రుడ్డు లాంటివి ఏ వారములో ఇస్తున్నారు అనే దానిపై అరా తీశారు.

## ప్రాజెక్టు పరిశీలనకు రానున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**హొళగుంద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సాగునీటి పారుదల ప్రాజెక్టు(వేదావతి)పరిశీలనకు నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విచ్చేస్తున్నట్లు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్యలు వస్తున్నట్లు తెలిపారు. సిపిఐ కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, విద్యార్థి యువజన సంఘం నాయకులు, కార్మిక సంఘం నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ పనుల్లో కార్మికుడు నాగబాబు మృతి

**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆ నిర్మాణ పనుల్లో లారీలో వున్న ఇనుపకడ్డీలను దించడంలో తగిలి అక్కడికక్కడే కార్మికుడైన నాగబాబు మృతిచెందారు. నిర్మాణ పనుల్లో భాగంగా కంకర, ఇసుక, సిమెంటు, ఇనుపకడ్డీల లారీలు వస్తున్నాయి. ఇనుపకడ్డీల లారీలో నుంచి లోడ్‌ను దించడంలో ప్రమాదవశాత్తు అక్కడ పనిచేస్తున్న కార్మికుడు నాగబాబు (38) కడ్డీలు తగులుకొని అక్కడికక్కడే మృతిచెందాడు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నెలరోజుల్లో కోటి రూపాయల కలెక్షన్‌తో వాల్తేరు వీరయ్య

–పేదలకు బిర్యాని ప్యాకెట్ల పంపిణి

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమాకు అపూర్వ స్పందన లభించింది. నంద్యాల పట్టణంలో సంక్రాంతి పండుగ సందర ్భంగా విడుదలైన వాల్తేరు వీరయ్య సినిమాకు ఈరోజు నాటికి 30 రోజుల్లో కోటి రూపాయల కలెక్షన్‌తో అగ్రగామిగా నిలిచి సినిమా రంగంలో తనదైన ప్రత్యేకతను నిలబెట్టుకున్న చిరంజీవి అభిమానులు సోమవారం పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు. సినిమా కటౌట్‌లకు పాలాభిషేకం చేసి పేదలకు బిర్యాని ప్యాకెట్లు పంపిణి చేశారు. గత 30 సంవత ్సరాలుగా సినిమా రంగంలో విజయాలు సాధిస్తు తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకొన్న చిరంజీవి అభిమానులు రోజు రోజుకు సంఖ్య పెంచుకుంటూ పోతున్నారు. తమ అభిమానులు రక్తదాన శిబిరాలతో పాటు సేవా కార్యక్రమాలు కూడ చేయాలని సినిమా ప్రోరిలీజ్ సందర ్భంగా ఇచ్చిన సందేశం మేరకు అభిమానులు ముందుకు పోతున్నారు.

## ఖాతాదారులకు పార్కింగ్ ఎక్కడ..?

**పత్తికొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పట్టణంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో బా ్యంకుకు వచ్చే ఖాతాదారులకు వెహికిల్ పార్కింగ్ ఎక్కడ అని వాహనదారులు బ్యాంకు వారిని ప్రశ్నిస్తున్నారు. ఎస్‌బిఐ బ్యాంకు పనినిమిత్తం బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు తమ వాహనాలు నిలపడానికి స్థలం లేకపోవడంతో ఎక్కడబడితే అక్కడ వాహనాలు వదులుతున్నారు. బ్యాంకు పక్కనే వాహనాలు వదలడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇక్కడ వాహనాలు నిలిపితే అందులో గాలి తీసేస్తామని గోడలకు రాసివుంచారు. దీంతో ఖాతాదారులు తమ వాహనాలు ఎక్కడ నిలుపుకోవాలే అర్థంకాక సతమతమవుతున్నారు. కావున బ్యాంకు మేనేజర్ వారు పనినిమిత్తం వచ్చే ఖాతాదారులకు పార్కింగ్ స్థలాన్ని చూపించాలని ఖాతాదారులు, ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు కూడా చొరవ చూపాలని ఖాతాదారులు వేడుకుంటున్నారు.

## అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి

**ఆస్పరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి ముద్దురంగన్నలు డిమాండ్ చేశారు. సోమవారం దళిత వాడలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ డిహెచ్‌పిఎస్ నాయకులు కృష్ణమూర్తి అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలోనే స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినప్పుడు అధికారులు కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని కానీ ఇంతవరకు అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టడంలో విఫలం చెందారని ఆరోపించారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహం చుట్టూ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండలంలో దళిత కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, డ్రైనేజీ, నీటి సమస్య, సిసిరోడ్లు ఏర్పాటు చేయాలని, ఎస్‌సి, ఎస్‌టిలు కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు దళితులకే కేటాయించాలన్నారు. గత మూడు సంIIల నుండి ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారని ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన పథకాల్లో కోత విధించడం జరుగుతుందని బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నారే గాని వినియోగంలో చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, రామచంద్ర, రాజు, దేవదాసు, రంగన్న, పులికొండ, హరికృష్ణ, దశరథ్, విజయ్, శంకర్, కుమారు, కాశన్న, వీరభద్రి, నాగన్న, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేయింగ్ బిల్స్ ఎక్కడ..?

**పత్తికొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో ప్రజలు, రైతులు ఇల్లు కట్టుకోవడానికి ఇసుకను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. అయితే వీటికి వేయింగ్స్ బిల్స్ లేకుండ ఇష్టానుసారంగా ఇసుకను సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేయింగ్ బిల్స్ లేకపోవడంతో ఇసుక ఎంత వేస్తున్నారో అర్థం కావడం లేదని ఇసుక కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం వేయింగ్ బిల్స్ వేసి ఇసుకను సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. వేయింగ్స్ బిల్స్ లేకపోవడంతో తూకాల్లో తేడాలు వస్తున్నాయని మండిపడ్డారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికే వేయింగ్స్ బిల్స్ వేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి మార్కెట్‌యార్డులోని ఇసుక డంపింగ్ యార్డును పరిశీలించి వేయింగ్ మిషన్ ఉండేలా చర్యలు తీసుకుని, ఇసుకకు వేయింగ్ బిల్స్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 'వైసీపీ విజయంలో సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర వహించాలి'

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో వైఎస్‌అర్ కా ంగ్రెస్ పార్టీ విజయంలో అయా గ్రామాల్లోని గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర వహించాలని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షులు మొలక రాజారెడ్డి పెర్కొన్నారు. సోమవారం మండలంలోని తిమ ్మనాయినిపేట, కమ్మవారిపల్లె, పెద్దవెంతుర్ల, కోటపాడు తదితర గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటి కార్యక్రమంపై చర్చించారు. ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా విధులు నిర్వహించి, మన ముఖ్యమంత్రి నిర్ధేసించిన 175నియోజకవర్గాల గెలుపే లక్ష్యం పని చేయాలని అంబటి గుర్విరెడ్డి, మొలక రాజారెడ్డి పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీగాల వెంకటసుబ్బయ్య, కోటపాడు ఈశ్వరరెడ్డి, అయా గ్రామాలకు చెందిన గ్రామసర్పంచ్‌లు, ఎంపిటిసి, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ మద్దతు ధరతో శనగ కొనుగోలు కేంద్రాలు'

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పప్పు శనగ రైతుల కోసం ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాళుకు రూ.5335 చెల్లించి పప్పు శనగ దిగుబడి కొనుగోళు చేస్తుందని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ పెర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్ల గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటనమోదు చేసుకొని ఈకెవైసీ పూర్తి చేసుకున్న రైతులు మాత్రమే శనగ పంట కొనుగోళుకు అర్హులు అవుతారని వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంకా 1050మంది రైతులు ఈకెవైసీ పూర్తి చేసుకోలేదని వెల్లడించారు. త్వరితగతిన రైతులు ఈకెవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. స్థానిక పోస్టాఫీసులో రూ.50 చెల్లించి ఈకెవైసీపీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## అప్పర్‌భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారి....

– కృష్ణానది యాజమాన్యం బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ;** ఆదోనిలోని ఆర్ట్స ్ కళాశాలలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాయలసీమకు న్యాయం చేయకపోగా తీవ్ర అన్యాయానికి గురిచేసే కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు ఆమోదం తెలపడం దారుణమన్నారు. క్రిష్ణ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేకుండా బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా జాతీయ జలసంఘం అనుమతులతో పాటు కేంద్ర హోదా కల్పించి సుమారు 5300 కోట్లతో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం రాయలసీమ రైతాంగాన్ని ఎడారిగా చేయడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలోని ప్రాజెక్టులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే కృష్ణానది యాజమాన్యం కర్నూలులో ఏర్పాటు చేయాలని కృష్ణానదిపై సంగమేశ్వరం వద్ద తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీని నిర్మించాలని, రాయలసీమ పశ్చిమ ప్రాంతం తీవ్ర కరువును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష , రామంజిని, శాంతప్ప, రంగన్న, సురేష్, ఉరుకుంద, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోనె సంచుల గోల్‌మాల్‌లో.. గూడుపుఠాణి..!




**మిడుతూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ;** రైతులకు పంపిణీ చేయాల్సిన గోనెసంచుల గోల్‌మాల్ వ్యవహారం తెరమరుగైనట్లేనా.. సంచుల వ్యవహారంలో లక్షలు చేతులు మారాయన్న ఆరోపణలు వస్తున్న కదలని అధికారగణం. ఏపీఎం కల్పలతపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టని అధికారులందరూ ఒక్కటయ్యారా.... అధికారుల అలసత్వంపై కోర్టును ఆశ్రయిస్తామంటున్న తలముడిపి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు. గోనెసంచుల గోల్‌మాల్ నిజంగా జరిగి ఉంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. దీని వెనక అధికార పార్టీ ప్రజాప్రతినిధుల హస్తం ఉందా? మిడుతూరు మండలంలో గోనెసంచుల గోల్‌మాల్ వ్యవహారం తెరపైకి రావడంతో ఇందులో లక్షల అవినీతి జరిగిందా అంటూ అందరూ ముక్కున వేలేసుకున్నారు. ముందుగా తలముడిపి గ్రామంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు సీతారామ్‌రెడ్డి, ఖాతా అంకిరెడ్డిలు ఈ బాగోతం వెలుగులోకి తేవడంతో పాటు సమస్యను జిల్లా కలెక్టర్, జేసీ, సంబంధిత పీడీ దృష్టికి తీసుకెళ్లగా కొంత కదలిక చోటు చేసుకుంది. అయితే ఈ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీఎం కల్పలతతోనూ పిలిచి మాట్లాడడం జరిగింది. అంతటితో ఆగిపోయింది. తలమడుగు గ్రామానికి హుటాహుటిన మండల ఐక్యసంఘం ద్వారా పంపిణీకై గోనెసంచులు తలముడిపికి తరలించారు. కాగా ఆ సంచులకు రంధ్రాలు పడడంతో వాటిని తీసుకెళ్లడానికి రైతులు నిరాకరించడంతో ఆ గోనెసంచులు ప్రస్తుతం తలముడిపి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలోనే ఉన్నాయి. అలాగే మండలంలోని మాసాపేట, నాగలూటి, కడుమూరు, వీపనగండ్ల, తిమ్మాపురం, చెరకుచెర్ల, తలముడిపే, అలగనూరు, జలకనూరు గ్రామాలకు రైతులకు పంపిణిణ చేయడానికి 2020-21 సంవత్సరానికి చెందిన 73,841 గోనెసంచులు పంపిణీ చేసినట్లు ప్రస్తుతం అధికార గణాంకాలు రికార్డుల్లో కనబడుతున్నాయి. అయితే గ్రామాల్లో కొన్ని గోనెసంచులు మాత్రమే పంపిణీ చేసి మిగిలిన గోనెసంచులను సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తతంగం జరిగిందని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు. ఈ అవినీతిపై విచారించడానికి అధికారులు ముందు రావడంలేదన్న కారణం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు జోక్యం ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పీరుసాహెబ్‌పేట గ్రామంలో కూడా గోనెసంచులు చాలామంది రైతులకు పంపిణీ చేయలేదని, అయితే సంచులు పంపిణీ చేసినట్లు రైతులతో ఫోర్జరీ సంతకాలు జరిగాయని, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డిలు ఆరోపించారు. ఇతర గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. ఏపీఎం కల్పలతపై విచారణ చేపట్టి నిజాలు బయటికి తీయాలని, లేదంటే కోర్టుకు వెళ్లనున్నట్లు సర్పంచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మరి ఏపీఎం కల్పలతను నిజంగా అధికార ప్రతినిధులు వెనకేసు కొస్తున్నారా, అదే నిజమైతే ఇందులో అధికారుల పాత్ర ఎంతో, మరి లెక్క తేలేది ఎన్నడూ, మరి ఇంత అవినీతి బాగోతం బట్టబయలైనా పట్టించుకోవడంలేదంటే అంతాపంచుకున్నారా ఈగూడుపుఠాణిపై కాలమే నిర్ణయించాలి.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలి

- అర్హులైన నిరుపేద మహిళలకు మూడు ఎకరాల భూమిని పంపిణి చేయాలి : ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత ్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని అలాగే మహిళాదినోత ్సవం సందర ్భంగా మార్చి 8వ తేదిన సెలవుదినంగా ప్రకటించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. మహిళల సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్‌కు స్పందన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ నాయకులు అందజేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు దండువీరయ్య మాట్లాడుతూ ఈనెల 13న అన్ని జిల్లాకలెక్టరేట్‌ల ఎదుట, 20వ తేదిన అన్ని మండల తహాశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలను, గ్రామాలలో మహిళా సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతిమహిళకు మూడు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. అంతేకాకుండా కుటుంబంలో వున్న భార్యభర్తలిద్దరికి భీమా సౌకర్యం కల్పించి కుటుంబంలో ఏవరైనా చనిపోతే వారికి భీమా వచ్చేవిధంగా చూడాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిపట్టణంలో, గ్రామంలో నిరక్షరాస్యత నిర్మూలించేందుకు సావి త్రీబాయి పూలే వయోజన విద్యాకేంద్రాలను ఏర్పాటు చేసి రాత్రి సమయాల్లో మహిళలకు విద్యను అందించెందుకు కృషిచేయాలన్నారు. జంబు పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అగ్రకులాల పేదల మహిళలకు 400 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు బ్యాంకు లోన్ మంజూరులో సబ్సిడిని వర్తింపచేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు మహిళా అత్యాచార నిరోధక చట్టాన్ని పార్లమెంటులో బిల్లును తీసుకురావాలన్నారు. అంతేకాకుండా ప్రధాన పట్టణాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతిజిల్లాలో మహిళా కమిషన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాల నివారణ కోసం ప్రతిజిల్లాలో ఉమెన్స్ ప్రొటక్షన్ సెల్ ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టరుకు అందజేసినట్లు దండువీరయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పరిసరాల్ల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం

– సర్పంచ్ చలవాది రంగమ్మ

**హొళగుంద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం హొళగుందలోని ఈబిసి కాలనీలో వార్డు మెంబర్లు అబ్దుల్ రెహమాన్, సుభాన్‌ల పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ఎక్కడబడితే అక్కడ చెత్త పడేయకుండ పంచాయతీ వారు ఇచ్చిన చెత్త కుండీలలో చెత్తను వేసి పంచాయతీ సిబ్బందికి తోడ్పాటునందించాలని పేర్కొన్నారు. అలాగే దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చేయిస్తున్నామన్నారు. గ్రామస్తులు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని తమకు సహకరించాలన్నారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనకు స్వస్తి పలకండి

– ఎమ్మెల్సీ ఎన్నికలు, 2024 సాధారణ ఎన్నికలకు రెఫరెండంగా మారనున్నాయి
–పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు

**బేతంచెర్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ బలపరిచిన అభ్యర్థులను చట్టసభలకు పంపాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక పాతబస్టాండ్, బస్టాండ్ నందు ప్రచారం నిర్వహించారు. ముందుగా సీఐటీయు కార్యాలయంలో సీపీఎం నాయకులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు సాక్ష్యాత్తు ప్రధాన మంత్రే మధ్యవర్తిత్వం వహిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. కేంద్రం ఇచ్చిన బడ్జెట్ ఉత్తమంగా ఉందని ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన కితాబు ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉపాధిలేక ప్రశ్నించే వారి పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు శృతిమించిపోయిందన్నారు. వీటన్నింటి పై చట్టసభల్లో పోరాడేందుకు పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి పంపాలని విజ్ఞులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు వేసేటప్పుడు ఆలోచించాలని ఆయన కోరారు. అనంతరం సీపీఎం, సీఐటీయు నాయకులతో కలిసి కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. ఆయన వెంట సీఐటీయు, సీపీఎం నాయకులు యల్లయ్య, వై.బి. వెంకటేశ్వర్లు, శివశంకర్, పలువురు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ఉన్నారు.

## మెను ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించాలి

ప్యాపిలి పిబ్రవరి13(ప్రభాతవార్త): విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం భోజనాన్ని వడ్డించాలని డోన్ డిప్యూటి డిఈవో క్రిస్టోఫర్ ఆదేశించారు. మండల కేంద్రమైన ప్యాపిలిలోని బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలుపై సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజనాన్ని సక్రమంగా వడ్డించడం లేదని, విద్యార్థులు ఆర్థాకలితో అలమటిస్తున్నారని వచ్చిన పిర్యాదులపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నదని, పథకం అమలులో అక్రమాలకు పాల్పడితే ఏజన్సీని రద్దుచేస్తామని హెచ్చరించారు. పిల్లలకు ప్రభుత్వం నిర్ధేశించిన మెను ప్రకారం కోడిగుడ్లను అందించాలని సూచించారు. బాలికల పాఠశాలలో పదవతరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. పదవతరగతి పరీక్షలకు అంతరాయం కలగకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల హెచ్‌ఎం మధుసూధన్‌శర్మ, బాలికల పాఠశాల హెచ్‌ఎం విజయనిర్మలదేవి, పిడి మధు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ చేతుల మీదుగా టాలెంట్ టెస్ట్ పరీక్షా పేపర్ ఆవిష్కరణ

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ;** డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్స్ పేపర్ ్సను సోమవారం టూ టౌన్ సీఐశ్రీనివాస్ నాయక్‌తో ఆవిష్కరణ చేశారు. అనంతరం డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని డీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదోని మండలంలోని ప్రతిఒక్క స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పబ్లిక్ పరీక్ష ఎలా రాయాలి, పేపర్ ఎలా వస్తుందన్న భయపడుతూ ఉన్న విద్యార్థులకు ఈ ఎగ్జామ్ భయాన్ని పోగొట్టి, ఎగ్జామ్ బాగా రాయలగలమన్న ధైర్యాన్ని నింపుతుందన్నారు. అలాగే 10వ తరగతి అన్ని సబ్జెక్టులకు సంబంధించిన బిట్ పేపర్‌ను కూడా తయారు చేయడం జరిగిందన్నారు. డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇలా టాలెంట్ టెస్ట్ అనేది నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డీఎస్ ఎఫ్ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు హరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## రూపాయి డాక్టర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేయండి

– ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి

**బనగానపల్లె, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** ఆక్స్ పర్డ్ యూనివర్శిటీలో సూపర్‌స్పెషాలిటీ డాక్టర్‌గా చదివి అక్కడే ప్రొఫెసర్‌గా పనిచేసి మాతృదేశానికి సేవ చేయాలని మనదేశానికి వచ్చి సొంత గ్రామంలో రూపాయికి వైద్యం అందిస్తున్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి కోరారు. బనగానపల్లె పట్టణంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవస్వామి మాట్లాడుతూ నిస్వార్థపరుడు మాతృదేశం కోసం సేవ చేయుటకు వచ్చిన డాక్టర్ చామల అనిల్ వెంకట ప్రసాదరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.లింగమయ్య, బనగానపల్లె ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు జె.వెంకటకృష్ణుడు, నాయకులు పోలియ నాయక్, రఫి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం

**బనగానపల్లె, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివబాలకృష్ణ సోమవారం మాట్లాడుతూ ప్రస్తుత బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో గల జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీకి స్థానిక రైల్వేస్టేషన్ నుంచి బొగ్గు రవాణా జరుగుతుందన్నారు. ఈ రవాణాలో రోడ్డు వెంట బొగ్గు పడడం వల్ల ఈ బొగ్గు మీద వాహనాలు నడుస్తుండడంతో స్కిడై కిందపడి దెబ్బలు తగులుతున్నాయని అది కనపడే దృశ్యంకాని కనపడకుండా ఈ బొగ్గు వాహనాలు తిరగడం వల్ల మెత్తగా తయారై గాలిలో కలిసిపోయి గాలిని కలుషితం చేసి ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు అధికమయ్యేలా చేస్తాయన్నారు. అంతేకాకుండా ఇవి దుమ్ముతో కలిసి కళ్లల్లో పడడం వల్ల కంటి రెటీనా దెబ్బతింటుందన్నారు. కాబట్టి ఫ్యాక్టరీ యాజమాన్యం దీనికి బాధ్యత వహిస్తూ వారి ట్రాన్స్‌పోర్ట్ లోడ్ తగ్గించి సరైన పట్టాలు బిగించుకుని ఇలా రోడ్డు వెంట పడకుండా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది చూస్తు కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. ఇకనైనా అధికారులు దీని పై స్పందించి ఫ్యాక్టరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ఇది ఇలాగే కొనసాగితే ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాలను దెబ్బతిస్తున్నందున ఈ సిమెంట్ ఫ్యాక్టరీ బంద్‌చేయించేంత వరకు కూడా పోరాడుతామని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని

– అభినందించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని తమ్మడపల్లె గ్రామానికి చెందిన వై.సి.మద్దిలేటి కుమార్తె మధుప్రియ రాష్ట్రస్థాయి స్పోర్ ్స అరబిక్స్ ఫిటె ్నస్ ఛాంపియన్‌షిప్ మెరిట్‌లో గోల్డ్‌మెడల్ అదే విధంగా రాష్ట్రస్థాయిలో స్థానం సంపాదించింది. ఈ మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సి ంగ్ చైర్‌పర్స న్ బీసీ ఇందిరారెడ్డి వారి స్వగృహంలో మధుప్రియను ప్రశంసించి జీవితంలో చదవుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని భవిష్యత్తులో మరె న్నో పతకాలు సాధించాలని అదే విధంగా క్రీడల్లో రాణించాలని ఆమె ఆకాక్షించారు.

## మూడు స్టేషన్ల పరిధిలో వాహనాల వేలం

**బనగానపల్లె, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల వేలాలు సోమవారం నిర్వహించారు. బనగానపల్లె పోలీస్ సర్కిల్ పరిధిలోని బనగానపల్లె, నందివర్గం, అవుకు పోలీస్‌స్టేషన్ల పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పోలీసులు వేలం నిర్వహించారు. బనగానపల్లె పోలీస్‌స్టేషన్ వద్ద 20మోటర్ సైకిళ్లు, ఒక కారు, నాలుగు ఆటోలను వేలంపాటలో ఉంచారు. పలువురు వ్యక్తులు 7మోటర్ సైకిళ్లను ఈ వేలంపాటలో పొందారు. ఈ వాహనాలకు జీఎస్టీతో కలిసి రూ.1,07,190లు ఆదాయం వచ్చినట్లు బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు తెలిపారు. అదే విధంగా నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో 3మోటర్ సైకిళ్లను వేలంలో ఉంచగా 2మోటర్ సైకిళ్లను వేలంలో ఔత్సాహికులు పొందినట్లు తెలిపారు. ఈ వేలం ద్వారా జీఎస్టీతో కలిపి రెండు వాహనాలకు రూ.51,408లు ఆదాయం వచ్చినట్లు సీఐ తెలిపారు. అవుకు పోలీస్‌స్టేషన్ పరిధిలో 27మోటర్ సైకిళ్లు, ఒక కారును వేలంలో ఉంచగా 23మోటర్ సైకిళ్లను ఔత్సాహికులు వేలం పాటలో దక్కించుకున్నట్లు సీఐ తెలిపారు. 23వాహనాలకు జీఎస్టీతో కలిపి రూ.2,23,026లు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. సెబ్ సీఐ సుభాషిణి, బనగానపల్లె పట్టణ ఎస్ఐ పి.రామిరెడ్డి, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, అవుకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2024లో టిడిపి విజయం తథ్యం

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2024 సాధారణ ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలుకుతారని మండల టిడిపి నాయకులు అన్నారు. మండలంలోని పెద్దదేవులాపురం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా వారు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం చేసు ్తన్న అరాచకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెపా ్లలని కోరారు. రాష్ట్రంలో పేదల పాలిట ప్రభుత్వం శాపంగా మారిందని సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెంచి ప్రజల పొట్టకొడుతున్నారని వారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని వారు కోరారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్‌రెడ్డి, మండల అధ్యక్షులు నందిపాటి నరసింహా రెడ్డి, పెద్దదేవులాపురం సర్పంచ్ పెద్దినేని పెద్దన్న, సర్పంచు యలగల రామచం ద్రుడు, తాటికొండ బుగ్గరాముడు, వెంకటేశ్వర్లు, మధుసూధన్, బాలసుబ్బారెడ్డి, జాకీర్‌ఖాన్, శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

ఆదోనిటౌన్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ; ఆదోనిలోని మండిగిరి, మున్సిపల్ కాలనీల్లో వెలిసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి సీతారాముల దేవస్థానంలో పదో వార్షికోత్స వ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచే ఉత్స వమూర్తు లకు అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ వారు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం పురవీధులగుండా ఉత్స వమూర్తు లకు పల్లకిసేవ, చిన్నారులు, మహిళలు మేళతాళాలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగేంద్రస్వామి, వెంకటాద్రి, వెంకటస్వామి, రామంజి, శ్రీధర్, ఉదయ్, శివమాలధారలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చిప్పగిరి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మినారాయణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న ఆంధ్రజ్యోతి పత్రికలో చెరువు చదునాయే అనే శీర్షిక వెలువడిందని ఈ కథనంలో మంత్రి జయరాం అనుచరుడి హస్తం ఉన్నట్లు ప్రచురితమైందని ఈ వార్త అసత్యం అనిపిస్తే పరువు నష్టం దావా వేయాలి కానీ ఆలూరు వైసిపి మండల కన్వీనర్ తన అనుచరులతో కూర్చొని ఒక వీడియో రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియోలో ఇక నుంచి మంత్రి గురించి వార్తలు రాస్తే ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ,కర్నూలు బ్యూరో ఇంచార్జ్ కొండప్పలను బండికి కట్టుకుని ఈడ్చుకెళ్తాం అనడం ఎంతవరకు సమంజసమన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల మండల గౌరవ అధ్యక్షులు భాషా,అధ్యక్షుడు కృష్ణమూర్తి,మండల జర్నలిస్టులు గోవిందు,రవి,యూసుఫ్‌లు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఘన సన్మానం



**వెలుగోడు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** బాల్ బ్యాడ్మెంటన్ ఆటలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న వెలుగోడుకు చెందిన క్రీడాకారుడు హుస్సేన్‌బాషను ఎస్.డి.పి.ఐ. పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నంద్యాల అధ్యక్షులు మహబూబ్‌బాష, శ్రీశైలం నియోజకవర్గం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో హుస్సేన్‌బాషను, అతని కోచ్ ఫైజుల్లాను సన్మానించి రూ,3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతు ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, తల్లిదండ్రులు లేకున్న ఉపాధ్యాయులు మరియు కోచ్ సహకారంతో బాల్ బ్యాండ్మెంటన్‌లో మండల స్థాయి నుండి అంచెలంచలుగా జాతీయ స్థాయికి ఎదగడం హర్షణీయమని, దీనిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అకౌంటుకు రైతులు అదారు లింక్ చేయించుకోండి



**దొర్నిపాడు(కోవెలకుంట్ల) ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** కేంద్రము రైతులకు అంది ంచే పియం కిసాన్‌కు పొందదానికి రైతులు అకౌంటుకు అదారు లింక్ చేయిం చుకోవా లని ఎఓ శ్రీకృష్ణ కోరారు.సోమవారము వ్యవసాయ కార్యాలయంలో ఎఈఓలతో అయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మండ లంలో 82మంది అకౌంటుకు అదారు లింక్ చేయించుకోలేదని చెప్పారు. వీరు వెంటనే లింక్ చేయించుకోవాలని చెప్పారు. అలాగే చేయక పోతే కేంద్రము రైతులకు అందించే పెట్టుబడి సహాయ నిది రాదని చెపా ్పరు అలాగే పండించిన పంటకు ఈక్రాప్ చేయించుకోవాలని ఈకేవైసిని కూడా రైతులు చేయించు కోవాలని చెప్పారు. అలాగే మండంలో1262 మంది రైతులు పియం కిసాన్‌కు పథకానికి బోఎటిని వేలు ముద్రలు వేయలేదని ఈలాంటి రైతుతు సంబందిత కేంద్రాల వద్దకు వెల్లి ఈకెవైసి చేయించు కుంటేనే పెట్టుబడి సహాయ నిధి వస్తుందని చెప్పారు.

## పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని వాల్‌పోస్టర్లు విడుదల



**తుగ్గలి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములు,రైతుసంఘం నాయకులు భాస్కర్‌రెడ్డి,కొండారెడ్డిలు అన్నారు. సోమవారం తుగ్గలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోతుల నాగరాజు ఇంటర్మిడియట్ స్థాయి నుంచి విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు చేశారన్నారు. వీటి కోసం 1990లో 16రోజులు,1990ర్యాగింగ్ వ్యతిరేక ఉద్యమంలో మూడురోజులు,1997లో సంక్షేమ హాస్టల్ రద్దుకు వ్యతిరేక ఉద్యమం కోసం రెండ్రోజులు, 2013లో సమైక్యాంధ్ర ఉద్యమంలో నాలుగురోజులు జైలుకు వెళ్లడం జరిగిందన్నారు. అటువంటి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. పట్టభద్రులు ఆలోచించి పిడిఎఫ్ అభ్యర్థికి తమ ఓటును వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ప్రతాప్,డివైఎఫ్ఐ నాయకులు ఎల్లప్ప,సిపిఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**వెలుగోడు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో శ్రీశ్రీ సేవలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎస్టీ కాలనీలో సేవలాల్ యూత్ ఆధ్వర్యంలో నంద్యాల బ్లైడ్ కేంద్రం వారు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శ్రీశైలం నియోజక వర్గం వైకాపా సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. యం.పి.పి.లాలం రమేష్, వైకాపా మండల నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇలియాస్, తిరుపంరెడ్డి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి విక్రంసింహ్మానాయక్,సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు రావాలి

**మద్దికెర,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు రావాలని ఏపియుడబ్ల్యుజె నాయకులు అన్నారు. సోమవారం మద్దికెరలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పత్రికలో చెరువు-చదునాయే అనే శీర్షికతో కథనం ప్రచురించడం జరిగిందని ఇందులో ఆలూరు పట్టణంలో మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరుడు హస్తం ఉన్నట్లు రాశారన్నారు. ఈ వార్త అసత్యం అనిపిస్తే పరువు నష్టం దావా వేయొచ్చు కానీ ఆలూరు వైసిపి మండల కన్వీనర్ వీరేష్ తన అనుచరులతో కూర్చొని ఒక వీడియో తయారు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియోలో వీరేష్ మాట్లాడుతూ ఇక నుంచి మంత్రి గురించి వార్తలు రాస్తే ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ,కర్నూలు బ్యూరో ఇంచార్జ్ కొండప్పలను బండికి కట్టుకుని తీసుకెళతామని అనడం జరిగిందన్నారు. నిజాలను నిర్బయంగా రాసిన జర్నలిస్టులపై ఎలాంటి హాని తలబెడతారోననే అనుమానం కలుగుతోందన్నారు. వారి నుంచి కొండప్పకు ప్రాణహాని ఉందని కావున దీనిపై క్షేత్రస్థాయిలో విచారించి వీరిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు, హెచ్చరికలు పెరిగిపోతున్నాయన్నారు. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి యాంటీ ఎటాక్ కమిటీలు ఏర్పాటు చేయాలని,జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె నాయకులు వీరశేఖర్,సుల్తాన్,బాబు,రాంబాబు,విజయ్, చంద్ర,శివచరణ్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఏపియుడబ్ల్యుజె నాయకులు

## భోజనశాలలోకి విద్యార్థులు వెళ్లాంటే ముక్కుమూసుకోవాల్సిందే..!



విద్యార్థుల కోసం చేసిన చిక్కుడుకాయ కూరను రుచి చూస్తున్న తహశీల్దార్

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లాలోని గురుకుల పాఠశాలను మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా అధికారులు ఎన్ని సార్లు తనిఖీ చేసినా భోజనాల శాల ల్లో పరిసరాలు పరిశుభ్రంగా మారడం లేదు. భోజనశాలలోకి విద్యార్థులు వెళ్లాంటే విద్యార్థులు ముక్కుమూసుకుని వెళ్లాల్సి పరిస్థితి. సోమవారం మధ్యాహ్నం తహశీల్దార్ పుల్లయ్యాయాదవ్ ఆస్మికంగా గురుకులాన్ని తనిఖీ చేశారు. దుర్గంధం వెదజల్లుత్ను విద్యార్థుల భోజనశాలను పరిశీలించిన తహశీల్దార్ కేర్‌టేకర్ గిరిధర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల కోసం వండిపెట్టిన భోజనం పరిశీలిస్తుండగా ముక్కవాసన రావడంతో ఆయన కేర్‌టేకర్‌పై ఆసహనం వ్యక్తం చేశారు. తహశీల్దార్ భోజన శాల పరిసరాల పరిశీలిస్తున్న సమయంలో దుర్వాసన రావడంతో అపశుభ్రంగా వున్న భోజనశాలలో విద్యార్థులు ఎలా అన్నం తింటారని ఆయన ప్రశ్నించారు. బియ్యం నిల్వలను,స్టోర్ రూమ్‌ను తనిఖీచేశారు. వేరుశెనగ విత్తనాలు పుక్కిపోయిన విత్తనాలను వినియోగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఫౌష్టికాహారం పెట్టకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గతయేడాది అక్టోబర్ నెలలో సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. అప్పట్లో మంత్రి కేర్‌టేకర్ గిరిధర్ పనితీరు మార్చుకోకపోతే ఉద్యోగం ఊడుతుందని హెచ్చరించినా ఆయన తీరు మార్చుకోకపోవడం విచారకరం.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**దేవనకొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో వడ్డగేరిలో సిసిరోడ్డు పనులను సోమవారం గ్రామసర్పంచ్ అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వడ్డగేరిలో సిసిరోడ్లు లేకపోవడంతో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి 15వ ఆర్థిక సంఘం నిధులతో సిసిరోడ్డు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ గోపాల్,వైసిపి నాయకులు కురువ ఈరన్న,రాఘవేంద్ర,నాగన్న,యేసేపు పాల్గొన్నారు.

## 65మంది రక్తదానం

**దేవనకొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** శ్రీ హజరత్ వన్నూరు స్వామి ఉరుసు సందర్బంగా కరివేముల గ్రామంలో "డేనియెల్ రాజ్ ఫౌండేషన్ ఆర్ఆర్ బ్లడ్ బ్యాంక్" ఆద్వర ్యంలో తలసేమియా వ్యాధితో భాదపడుతున్న చిన్నారుల జీవితం కోసం గ్రామ సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరంలో 65మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఉచిత రక్తదాన వైద్యశిబిరం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలు,యువత,రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసిన వారికి డేనియల్ రాజ్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రశంసపత్రాలను అందించారు.

## నేడు వన్నూరువలి స్వామి ఉరుసు

**దేవనకొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో వెలసిన వన్నూరువలి స్వామి ఉరుసు నేడు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు,గ్రామపెద్దలు సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఉరుసు ఉత్స వంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. 15న జియారత్ కార్యక్రమంతో ఉరుసు ఉత్స వాలు ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## శివ భక్తులకు అన్నదానం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** కర్ణాటక, మహారాష్ట్ర, రాష్ట్రంలోని వివిధ జిల్లా నుండి మహాశివరాత్రి పండుగను పురస్కారించుకొని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కాలినడకన వెళ్ళె భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. పట్టణ సమీపంలోని జమ్మిచెట్టు వద్ద గత 15ఏళ్ళుగా దాతల సహకారంతో గురుస్వామి జె.పాండురంగడు, జె.రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో భక్తులకు బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజిగౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్ అల్లూరి క్రిష్ణ, దేశెట్టి శ్రీనువాసులు, రంగస్వామి, బొట్టు రవి, ఖాజ, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలంలో రూ.2.23లక్షల ఆదాయం

**అవుకు, ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో సోమవారం ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయడం జరిగిందని ఎస్ఐ జగదీశ్వరరెడ్డి తెలిపారు.జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ వై.శ్రీనివాసరెడ్డి అవుకు పోలీస్‌స్టేషన్‌లో ఎక్సైజ్ కేసుల్లో సీజ్‌చేసిన 27మోటర్ సైకిళ్లు,ఒక కారు మొత్తం 28 వాహనాలను వేలంపాట నిర్వహించినట్లు వారు తెలియజేశారు.ఈ వేలంపాటలో జీఎస్టీతో కలుపుకుని రూ.2,23,026లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బరాయుడు,సెబ్ సీఐ సుభాషిణి,ఎస్ఐ జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు విజయవాడ నుండే సౌకర్యం

**ఆదోని,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** హజ్ యాత్రకు వెళ్లే వారు హైదరాబాద్‌కు వెళ్లి వెళ్లేవారని అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హజ్ యాత్రికుల సౌకర్యార్థం విజయవాడ నుండి సౌకర్యం కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విజయవాడ,ఇతర ప్రాంతాల నుండి మక్కా మసీదుకు వెళ్లే ముస్లిం సోదరులు హైదరాబాద్‌కు వెళ్లి హజ్ యాత్రకు వెళ్లేవారని దీంతో విజయవాడ నుండి వేళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి విమాన సౌకర్యం కల్పించడంతో వారి ఇబ్బందులు తొలగించినట్లయిందన్నారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు కర్నూలు మండల అధ్యక్షులు హుస్సేనయ్య,గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి సుబాకర్‌లు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్మికుల సంఘం మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పేరుతో ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని ఘనంగా ప్రారంభించారని ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి గ్రామాల్లో పరిశుభ్రతే ధ్యేయంగా కార్మికులు పని చేస్తునా న్నరన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛభారత్ కార్మికులు ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. పంచాయతీలో నిధులు లేవనే కారణంతో అక్రమంగా తొలగిస్తున్నారని వారిని స్వచ్ఛభారత్ కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే రాజకీయ వేధింపులు ఆపాలని,అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రాఘవేంద్ర,స్వచ్ఛభారత్ కార్మికులు మద్దిలేటి,పెద్ద వల్ల నాగన్న,నాగరాజు,కార్మికులు పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థికి ఫిట్స్‌తో స్వల్ప అస్వస్థత

### స్పందించిన వైద్య సిబ్బంది- తప్పిన ప్రమాదం



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థికి ఫిట్స్ రావడంతో స్వల్ప అస్వస్థతకు గురైయారు.డైనింగ్ హాల్‌లో విద్యార్థులందరూ భోజనం కోసం క్యూలైన్‌లో ఉండగా ఈ సంఘటన జరిగింది. తహశీల్ధార్ పుల్లయ్య యాదవ్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలిస్తున్న సమయంలో క్యూలైన్లో నిలిచి వున్న 8 వతరగతి విద్యార్థి భువన చంద్రకు ఫిట్స్ రావడంతో ఆస్వస్థతకు గురై కుప్పకూలి పడిపోయాడు. ఇది గమనించిన తహశీల్ధార్ ,ఉపాధ్యాయులు అందరూ భువన చంద్రను ప్యాన్ కిందికు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. దీంతో భువన చంద్ర స్ప ృహలోకి రావడంతో మెరుగైన చికిత్స కోసం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యాధికారి సభ ఆ విద్యార్థికి చికిత్స చేయడంతో ఆరోగ్యం మెరుగు పడింది. ఈ సంఘటన జరిగిన వెంటనే వైద్యాధికారి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో విద్యార్థులందరికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారు.సకాలంలో వైద్యసిబ్బంది స్పందించడంతో ప్రమాదం తప్పింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైర్ విజయలక్ష్మమ్మ, ఆరోగ్యకార్యకర్త విక్టోరియా, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలుట్ల చెన్నకేశవస్వామిని దర్శించుకున్న వై సీతారామిరెడ్డి



**దేవనకొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామిని సోమవారం మంత్రాలయం వైసిపి నేత,ఎమ్మిగనూరు ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ వై సీతారామిరెడ్డి దర్శించుకున్నారు. స్వామి దర్శనం కోసం వచ్చిన సీతారామిరెడ్డికి ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి పురోహితులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం సీతారామిరెడ్డికి శాలువా,పూలమాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి,దేవాలయ సిబ్బంది సురేష్,ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ మెంబర్ దస్తగిరి గౌడ్ తదితరులు పాల్గొనా న్నరు.

## పప్పుశనగకు గిట్టుబాటు ధర కల్పించాలి



**మద్దికెర,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** రైతులు వేసిన పప్పుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా రైతుసంఘం నాయకులు హనుమప్ప,మండల కార్యదర్శి నాగరాజులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన మద్దికెరలో సిపిఐ నాయకులు శనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెరిగిన వ్యవసాయ పెట్టుబడి రేట్లు,కూలీల దృష్ట్యా ప్రభుత్వం క్వింటం రూ.10వేలు ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. రైతు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని లేనిపక్షంలో దశల వారిగా ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. నాయకులు పక్కీరప్ప, అమ్మెన్న,వీరాంజనేయులు,రామాంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భూ సమస్యను పరిష్కరించండి..!



**తుగ్గలి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామ పంచాయతీ చెన్నంపల్లి రెవెన్యూ సర్వేనంబర్ 88లోని భూమి రెవెన్యూ రికార్డులలో రుద్రభూమి మరియు రంగస్వామి మన్యం పేరున కలిగి ఉందని ఈ భూమి ఆక్రమణకు గురి అవుతుందని సచివాలయ మండల అధ్యక్షుడు ఆర్ హనుమంతు ఆ గ్రామ పెద్దలతో కలిసి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స.నం 88లో గతంలో స్వచ్ఛభారత్ షెడ్లు స్వచ్ఛభారత్ బోరు ఉపాధి హామీ పథకం కింద చెక్ డ్యాంలు,ఇంకుడు గుంతలు మొదలగు పనులు చేయడం జరిగిందని తెలిపారు. ఆ భూమిని మునగాల శంకర్‌రెడ్డి అనే రైతు గతంలో చేసిన పనులన్నింటినీ తొలగించి సాగు చేసుకోవడానికి అనుగుణంగా మార్చుకోవడం జరిగిందని ఇదే విషయమై ఆ గ్రామ విఆర్ఓ,ఆర్ఐలకు అర్జీ రూపంలో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ సమస ్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో ఆ భూమి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఆయన మండల సర్వేయర్ గాదిలింగప్పకు వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సుంకన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

**దేవనకొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** స్వచ్ఛభారత్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు జిల్లా కమిటీ పిలుపుమేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు స్వచ్ఛభారత్ మండల నాయకులు సత్యరాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పేరుతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని గ్రామాల్లో పరిశుభ్రతే ధ్యేయంగా స్వచ్ఛభారత్ కార్మికులు పనిచేస్తున్నారని కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు 20నుండి25నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని కావున కార్మికులను దృష్టిలో ఉంచుకుని వెంటనే జీతాలు వేయాలని కోరారు. వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ గౌరీదేవి,ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రాఘవేంద్ర,స్వచ్ఛభారత్ కార్మికులు తిమ్మప్ప,రాముడు,మధు,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలి

**మద్దికెర,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** ప్రతి రైతు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి హేమలత అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ రబీ సీజన్‌లో పప్పుశనగ మరియు ఇతర పంటలు సాగు చేసుకుని పంట నమోదు చేసుకున్న రైతులందరు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈకెవైసి చేయించుకున్న రైతుల దగ్గర మాత్రమే పప్పుశనగ పంటను మార్క్‌ఫెడ్ వారు కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తారన్నారు. కావున రైతులందరు రైతుభరోసా కేంద్రాలలో తప్పకుండ ఈకెవైసి చేయించుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



**హొళగుంద,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ కోరారు. సోమవారం కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతూ హొళగుంద మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులను కోరడం జరిగింది. ఈ సందర్బంగా ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,టిడిపి యువ నాయకులు వీరేష్,టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జునలు మాట్లాడుతూ వైసిపి పాలన వచ్చిన తర్వాత సామాన్య ప్రజలు,ఉద్యోగస్తులు,నిరుద్యోగులు అనేక మంది అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో చదివిన చదువుకు ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. అయితే మరోపక్క ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున రానున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ముద్దాయికి జైలు శిక్ష,జరిమాన



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** ఆదోని తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలో పిఎస్ క్రైంనం.20/13 యు/ఎస్ 323,354,503ఐపిసి కేసులో బైచిగేరి గ్రా మానికి చెందిన ముద్దాయి హరిజన హుసేనిపై నేరం రుజువైనందుకు ఆదోని సీనియర్ సివిల్ జడ్జి శైలజ ముద్దాయి హుసేనికి 14నెలల సాధారణ జైలు శిక్ష , రూ.5వేలు జరిమానా విధించినట్లు తాలుక ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపారు.

**శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం,**
**శ్రీశైలం - 518101,కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్**

ఆర్.సి.నం.ఇ1/801/2023 - ప్రొక్యూర్ మెంట్ టెండరు ప్రకటన - తేది.08.02.2023

శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం, శ్రీశైలం, నంద్యాల జిల్లా - ఆలయ విభాగం తేది.1.04.2023 నుండి 31.03.2024 వరకు అనగా ఒక (1) సంవత్సరము కాలపరిమితికి కైలాసకంకణములను తయారు చేయుటకు చేయుటకు ఈ దేవస్థానమునకు అవసరమైన "ఉలన్ దారమును ఉండలుగా (చందనం మరియు నీలం రంగులలో)" సరఫరా కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు కోరబడుచున్నవి.

ఇతర వివరములకు e- ప్రొక్యూర్ మెంట్ ప్లేస్మెంట్ www.apeprocurement.gov.in లో చూడవచ్చును.

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో...
సం/- యస్.లవన్న
డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

## రాష్ట్ర హోంశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆర్థర్



**నందికొట్కూరు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీమతి తేనేటి వనితను నందికొట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ విజయవాడలోని వారి కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలు వివరించినట్లుగా తెలిసింది. కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గం ఎరువ విజయబాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు

**తుగ్గలి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** పేకాట ఆడుతున్న ఆరు మందిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన మండల పరిధిలోని గిరిగట్ల గ్రామ సమీపంలోని లింగాల వాగులో ఆదివారం చోటు చేసుకుంది. తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గిరిగట్ల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం రావడంతో తుగ్గలి ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై దాడులు చేసి పేకాట ఆడుతున్న 6మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మరి కొంతమంది పేకాట స్థావరాల నుండి పరారీ కావడం జరిగిందన్నారు. పరారైన వారిలో 7మందిని గుర్తించడం జరిగిందని,మరి కొంతమంది పేకాట రాయుళ్ల కోసం విచారణ జరుగుతుందన్నారు. పేకాట వద్ద రూ.1,18,325 లు, 40కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు,6సెల్‌ఫోన్లు, 10బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖులకు బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక అందజేత



కలెక్టరు మనజీర్ జిలాని సామూన్‌కు ఆహ్వానపత్రికు అందిస్తున్న ఈఓ

**మహానంది, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్ర మైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికలను నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టరు టి నిశాంతిలకు ఆలయ ఈఓ ఆహ్వానపత్రికలను అందజేశారు. మహానందిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలిరావాలని వారికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టరు, జేసిలకు స్వామివారి ఫోటో, కండువాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఎవరో గిట్టని వాళ్లు పనిగట్టుకొని యూనివర్శిటిని అప్రతిష్టపాలు చేసే కుట్రలు

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాయలసీమ యూని వర్శిటీలో మెన్స్ హాస్టల్‌లో చోటుచాలక అరు బయట భోజనాలు అంటూ ప్రచురించిన వరుస కథనాలను, అసత్యాలను, అవాస్తవాలను యూని వర్శిటి అధికార యంత్రాంగం ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తూ వాస్తవాలను తెలియజేస్తున్నాము. యూనివర్శిటి ప్రాంగణంలో నాలుగు మెన్స్ హాస్టల్ బ్లాకులు అందుబాటులో ఉండగా తుంగభద్ర హాస్టల్ 150, సంగమేశ్వర హాస్టల్ 180, కృష్ణ హాస్టల్ 100 మరియు నూతనంగా నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ 450 మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుత 450 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంజనీరింగ్ హాస్టల్ బ్లాక్‌లో 170 మంది పిజి విద్యార్థులకు సంగమేశ్వర, తుంగభద్ర బ్లాకుల్లో వసతి కల్పించడం జరిగింది. మొత్తం 600 మంది విద్యార్థులకు సరిపడా భోజనాలు తుంగభద్ర హాస్టల్‌లో తయారుచేసి అక్కడి భోజనశాలలో వడ్డించే ఏర్పాటు చేయడం జరిగింది. తుంగభద్ర హాస్టల్‌లో ఒకేసారి 250 మంది భోజనం చేయడానికి సరిపడా బోజనశాల అందుబాటులో ఉండగా ఒక్కోవిడతలో 200 మంది విద్యార్థులు అరగంట పాటు భోజనం చేసినా మూడు విడతల్లో గంటన్నర సమయంలో 600 మంది భోజనం ముగించవచ్చు. మధ్యాహ్నసమయంలో 12.30 గంటల నుంచి 2 గంటల వరకు భోజనం చేయడానికి లేని ఇబ్బంది రాత్రి 7.30 గంటల నుంచి 9 గంటల వరకు భోజనం చేయడానికి ఎలా ఇబ్బంది అవుతుంది?. నిజానికి ఇదంతా కావాలని ఎవరో గిట్టని వాళ్లు పనిగట్టుకొని యూనివర్శిటీని అప్రతిష్టపాలు చేయడానికి పన్నిన కుట్ర అని తెలియజేస్తున్నామన్నారు. ఇలా ఉండగా పెరుగుతున్న ఇంజనీరింగ్ విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి నూతనంగా నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్‌కు అనుబంధంగా భోజనశాల నిర్మించడానికి ఇటీవల జరిగిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం లభించింది. వీలైనంత త్వరగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కొత్త హాస్టల్ బ్లాక్‌లోనే భోజనశాల నిర్మించి అందుబాటులో ఉండడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది వాస్తవం. దయచేసి సంబంధిత అధికారిక వ్యవస్థ ద్వారా వాస్తవాలు తెలుసుకొని ప్రచురించాల్సిందిగా కోరుతున్నాము.

### ఫ్యాన్ కింద ఉక్కపోత

# సైకిల్‌పై స్వారీకి బిజ్జం పయనం ?

**2019లో రక్షణగా ఉన్న ప్రయోజనము శూన్యమే?**
**ప్రత్యర్థికి రెండు అవకాశము**
**ముచ్చటగా మూడవ సారికూడానా?**
**పోగొట్టుకున్న చోటనే వెతుకులాట?**
**మాతృ పార్టి చెంతకు బిజ్జం?**



బిజ్జం పార్థసారథిరెడ్డి

**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** వైసిపి వర్గ విబేదాలు నానాటికి పెరుగుతున్నాయి ఎన్నికల సమయంలో అందరు ఒక్కటై విజయం కోసం పాటు పడిన తర్వాత ఎడమొఖ,పెడ మొఖంగా వ్యవహరిస్తున్నారు.అలాంటి బనగానపల్లె నియోజక వర్గంలో త్రిమూర్తులు కలసి వైసిపి విజయం కోసం శ్రమించారు. చివరి నిమిషములో చక్రము తిప్పిన వ్యకిత పార్టి హ్యాండు ఇవ్వడముతో అలక పూని నేటి వరకు ఎలాంటి ప్రభుత్వం కార్యక్రమాలలో పాల్గొనలేదు.విజయానికి కారణమైన ఇద్దరిక పదవులు ఇచ్చారు కాని చివరి నిమిసహులో కీలంగా మారిన వ్యక్తికి ఎలాంటి పదవి ఇవ్వలేదు.దీనితో నిన్నమొనప్పటి వరకు ఎదురు చూసిన అ నాయకుడు నేడు మాతృపార్టి అయిన సైకిల్ ఎక్కడానికి సిద్దమయ్యారు అయన ఎవరో కాదు పాణ్యం మాజీ యంయల్ఎ బిజ్జం .వివరాలోకి వెల్లితే రాయలసీమలో వర్గాలు, అదిపత్య పోరుకే అది ప్రాదాన్య అయన ఓడిన గెలిచిన నమ్ముకున్న నాయకుడి మాట కోసం ప్రాణాలైన పనంగాపెట్టుతారు.నాయకుడి రాజకీయ భవిషత్తు కోసం ఎన్ని సంవత్సరాలైన ఎదురుచూస్తుంటారు అయన ఒక్క కనుసైగ చేస్తే చాలు వారు ఉన్న పలంగా వాలి పోతారు. అయన కనుసైగ చేయకుంటే ఎక్కడో ఒక చోట ఉంటూ అయన సైగ కోసంచూస్తు ఉంటారు. అయన వస్తే చాలు అయన చెప్పిందే శాసనము ఇలాంటి చరిత్ర సీమలో నేటికి కొనసాగుతునే ఉంది.అలాంటిదే 2019లో బనగానపల్లె నియోజక వర్గంలో జరిగింది.దాదాపు 15 సంవత్సరాల పాటు నాయకుడు నియోజక వర్గాని దూరంగా ఉండి కూడా ఒక్క సారిగా వచ్చిన తాను ఇతనికి మద్దత్తు ఇస్తున్నాను మీరు రండంటూ పిలుపు ఇవ్వడముతో ఒక్క సారిగా వచ్చి అతని విజయ బాటలో నిలువగా నేడు అక్కడ కూడా తమ నాయుడికి విలువ లేక పోవడముతో తిరిగి తాము పోగొట్టుకున్న చోటనే వెదుకోవాలంటు కార్యకర్తలు విశ్వసీయ సమాచారముఅయన నాయుడు ఎవరో కాదు బిజ్జం పార్థసారథిరెడ్డిజ అ నాయకుడు ప్యాన్ కింద ఉక్క పోత తట్టుకోలేక ఏకంగా మాతృ పార్టి అయన సైకిల్ ఎక్కడానికి సిద్దమవుతున్న తీరు బనగానపల్లె నియోజక వర్గంలో జరుగబోతుందని సమాచారము.వివరాలోకి వెల్లితే బనగానపల్లె నియోజక వర్గంలో ఎప్పటి నుండో కాటసాని, బిజ్జం వర్గాలకు మద్య అదపత్య పోరు కొనసాగుతుంది. ఈ పరంపరలో చాలా మంది అసువులు బాశారు అటు వైపునుండి కొందరు ఇటు వైపు నుండి కొందరు ఏకంగా తమ తండ్రులనే పోగొట్టుకున్నారు. ఈ పరంపరలో పాణ్యం నియోజక వర్గం రాజకీయ వేదిక మారడము జరిగింది.అదినుండి కాటసాని రాంభూపాల్‌రెడ్డి బిజ్జం సత్యంరెడ్డి మద్యఎన్నికల సమరము జరిగేది.ఇందులో కాటసాని విజయం డంకా మ్రోగించే వారు .ఇలాంటి తరుణంలో 1999లో బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథిరెడ్డి పాణ్యం తెలుగు దేశ తరుపున పోటీ చేసి విజయం సాదించారు. అ సమయంలో బిజ్జం సత్యంరెడ్డి ప్రత్యర్థుల చేతిలో హతము అయ్యారు. అనంతరము జరిగిన ఎన్నికల్లో అంటే 2004లో బిజ్జం ఓటమి చెందారు అసమయంలో నాటి స్వర్గీయ వైయస్ రాజశేఖరెడ్డి మద్యవర్థిగా వ్యవహరించి ఇద్దరిని కూర్చోబెట్టి రాజీ చేశారు అసయమ లో పాణ్యం నుండి ఎట్టి పరిస్థితుల్లో బిజ్జం పోటికీ చేయకూడదు అనే ఒప్పం కుదుర్చుకున్నారు. దీనితో బిజ్జం రాజకీయాలకు దూరంగా ఉంటు వచ్చారు. అయితే ఎపి విడి పోవడము 2014లో ఎన్నికల్లో తెలుగు దేశం విజయం సాదించడమ కూడా జరిగి ంది.అయితే 2009లో బనగానపల్లె నియోక వర్గంగా ఏర్పాట్లు కావడము జరిగింది దీనితో అక్కడి ప్రజారాజ్యం తరువున పోటీ చేసిన కాటసాని రామిరెడ్డి విజయం సాదించారు.అనంతరము 2014లో జరిగిన ఎన్నికల్లో బిసి రంగ ప్రవేషము చేసి బనగానపల్లెలో విజయం సాదించారు అ ంటు తరువాత జరిగిన 2019లో జరిగిన ఎన్నికల్లో వైయస్‌అర్ పార్టి తరుపున కాటసాని తిరిగి రంగ ప్రవేషము చేశారు అయితే ఈఎన్నికల్లో చివరి నిమిషములో తెలుగు దేశంలో ఉన్న బిజ్జంను వైసిపిలోకి తిప్పుకున్నారు. దీనితో కాటసాని వైసిపి తరుపున విజయంసాదించారు. అయితేబిజ్జం కాటసాని గెలుపుకు కృషి చేశాడు కాని పార్టిలో సముచిత స్థానము లేదనే వాదన వినిపించింది.దీనితో తెలంగాణాలో ఉంటు బిజ్జం తన కార్యకర్తలకు కాపాడుకుంటు వచ్చారు.అయితే కాటసాని విజయం కోసం పని చేసిన చల్లారామకృష్ణారెడ్డికి వైసిపి పార్టి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది.అలాగే అయన విజయాకి శ్రమించిన మరో నాయకుడు ఎర్రబోతుల కుమారికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కట్ట బెట్టింది.అయితేచివరి నిమిషంలో విజయానికి కారణము అయిన బిజ్జంకు నేటికి మొండి చెయ్యి చూపిస్తుందనే కార్యకర్తలు అంటున్నారు.ఈ పరం పరలో చల్లా రామకృష్ణారెడ్డి కరోనాతో మృతి చెందాడు. అసమయంలోనైన మా నాయకుడి పదవి వస్తుందని అశతో ఎదురు చూశారు కాని వైసిపి పార్టి అ పదవి తిరిగి చల్లా కుటుంబానికే కట్టబెట్టింది దీనితో చల్లా కుమారుడు చల్లా భగీరథరెడ్డి ఎమ్మెల్సీ అయ్యాడు.దీనితో బిజ్జం తీవ్ర నిరాశతో ఊగి పోయాడని తెలుస్తోంది. అయితే విది వక్రీకరించి చల్లా భగీరథ్‌రెడ్డి ఈమ్మోనియా వ్యాదితో ఇటీవల మృతి చెందాడు. దీనితో బిజ్జంలో మళ్లీ అశలు చిగురించారు. ఈసారైన మా నాయకుడికి పదవి వస్తుంది కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.కాని ఈసారి కూడా భంగ పాటు తప్పదనే భావనలో కార్యకర్తలు నాయుడికి వద్ద తమ బాదను వెల్లగనట్లు సమాచారము.ముచ్చటగా మూడవ సారి కూడా ఎమ్మెల్సీ పదవి బిజ్జం చేజారు తుందని విశ్వసనీయ సమాచాము.దీనితో నిరాశ తో తాను ఏ పార్టితో ఎదిగారో అ పార్టి(అంటేతెలుగు దేశం) వైపు చూస్తున్నారని వాదన బలంగా వినిపిస్తుంది

మా నాయకుడు ప్యాన్ కింద ఉండలేడు

ప్యాన్ పార్టి కోసం తాము తమ నాయుడు ఎంత శ్రమించిన అక్కడ ఉక్క పోత తప్ప ఏమీ మిగుల లేదని అందుకే మేము ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడేనే వతుకుంటామని కార్యకర్తలు అంటున్నారు.అందుకే ఇటీవల వైసిపి పార్టి ఏర్పాటు చేసిన గృహసారథుల నియమాపకములో చెన్నంపల్లె నుండి ఎవరిని ఎంపిక పం లేదని తెలుస్తోంది

వారికి రెండు సార్లు ఇస్తే మాకు ఒక్క చాన్సు వస్తే ?

2019లో ఎన్నికల్లో వైసిపి నాయుడికి విజయానికి వారు ఎ ంత వరకు శ్రమించారో మేము అదే విదముగా శ్రమించాము కదా అందుకు వారికి రెండు సార్లు ఇచ్చారు మాకు ఒక్క సారి చాన్సు ఇవ్వాలి కదా?మరి ఇస్తారా లేక ముచ్చగా మూడవ సారి ఎగనామమం పెడతారో వేచి చూడాలి మరీ?

### నేటి నుంచి జిల్లాస్థాయి

## సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన

**- ప్రతి పాఠశాల నుంచి సైన్స్ పరికరాలతో, విద్యార్థులతో హాజరుకావాలి - డిఇఓ, డిప్యూటి డిఇఓ**



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల డిప్యూటి డిఇఓ

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జిల్లాస్థాయిలో రాష్ట్ర విద్యా పరిశోధన అమరావతి అదేశాల మేరకు నేటి నుంచి జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, నంద్యాల డిప్యూటి విద్యాశాఖాధికారి మహమ్మద్ బేగ్ తెలిపారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభమయ్యే జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన స్థానిక ఎస్పీజి పాఠశాల యందు 9 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈసైన్స్ ఎగ్జిబిషన్ నందు మండలస్థాయిలో 5 ఉప అంశాలైన పరా ్యవరణ హిత పదార్థాల వాడకం, ఆరోగ్యం పరిశుభ్రత, సాఫ్ట్‌వేర్ అవశ్యకత, పర్యావరణం మరియు వాతావరణం మార్పులు, గణిత నమూనాలు వంటి వాటి పట్ల సైన్స్ ప్రదర్శనలు నిర్వహించబడతాయన్నారు. ప్రథమస్థాయిలో ఎంపిక కాబడిన వాటిని జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నందు ప్రదర్శిస్తారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొందిన సైన్స్ నమూనాలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. ఈసైన్స్ ఎగ్జిబిషన్ నందు స్థానిక పాఠశాలల విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు సందర్శించవచ్చు. జిల్లా సైన్స్ అధికారి సుందర్, జిల్లా కో-ఆర్డినేటర్ కెవి సుబ్బారెడ్డి, గిరిబోయిన నాగేంద్ర, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలువురు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం నెరవాడ వద్ద ఉన్న ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అజ్మతుల్లా (22) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఏడాది కళాశాలలో చేరిన అజ్మతుల్లా మొదటి సంవత్సరం హాస్టల్‌లో ఉండి చదువుతున్నా డు. సోమవారం తెల్లవారుజామున హాస్టల్‌లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి మృతిచెందడంతో కళాశాల యాజమాన్యం మొదట శాంతిరాం ఆసుపత్రిలో అనంతరం నంద్యాల ప్రభుత్వాసుపత్రి మార్చురీలో వదిలివెళ్లిన శాంతిరాం ఆసుపత్రి సిబ్బంది. ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో వుంచిన విద్యార్థి మృతిపై పలు అనుమానాలు చోటుచేసుకున్నాయి. కళాశాల యాజమాన్యమే కారణమంటున్న హాస్టల్ విద్యార్థులు. శోకసంద్రంలో విద్యార్థి తల్లిద ండ్రులు ఈసంఘటనపై ఆర్జీఎం కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదుచేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థి తల్లిదండ్రులు కోరుతు న్నారు. పాణ్యం ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

**నేడు ఆర్జీఎం విద్యాసంస్థల బంద్:** విద్యార్థి అజ్మతుల్లా మృతి సంఘటనపై విద్యార్థి సంఘాలు అందోళనకు తెరలేపాయి. విద్యార్థి మృతి అనుమానస్పదంగా ఉందని మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని నేడు ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఆర్‌విఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. గతంలో కూడ ఆర్జీఎం కళాశాలలో ఉషారాణి అనే విద్యార్థి మరణం కూడ అనుమానస్పదంగా చనిపోవడం జరిగిందని ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి కాబట్టి తక్షణమే అధికారులు ఆర్జీఎం కళాశాల గుర్తింపు రద్దుచేసి ఆర్జీఎం విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేసి విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో ఏ చిన్నపొరపాటు జరిగినా నిర్వాహకులే బాధ్యులు

**-విడియోకాన్ఫరెన్స్‌లో ఇంటర్‌బోర్డు కమిషనరు శేషగిరిబాబు విసిలో ఆదేశాలు**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐఓ

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో ఏ చిన్న పొరపాట్లు జరిగినా అయా కళాశాలల నిర్వాహకులు, ప్రిన్సిపాల్స్,డిఇఎస్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇంటర్‌బోర్డు కమిషనరు శేషగిరి బాబు విడియోకాన్ఫరెన్స్‌లో హెచ్చరించారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐఓ ఎస్‌విఎస్ గురువయ్యశెట్టి అధ్వర్యంలో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఒకేషనల్ విద్యార్థులకు 20వ తేదిన, రెగ్యులర్ విద్యార్థులకు 26వ తేది నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఆర్ఐఓ, డివిఇఓలు జమీర్‌బాష మాట్లాడారు. నంద్యాల జిల్లాలో 90 సెంటర్లలో 9,327 మంది విద్యార్థులు, కర్నూలులోని 111 సెంటర్లలో 17,572 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు హాజరవుతున్నారన్నారు. ప్రతికేంద్రంలో విద్యార్థులకు తాగునీటి వసతి, మెడికల్ సౌకర్యాలతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేశించారు. విధులను కేటాయించిన అధ్యాపకులు చిన్నచిన్న కారణాలతో విధులకు రాకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఏ ఒక్క అధ్యాపకుడు కూడ విధులకు గైర్హాజరుకాకూడదని అదేశించారు. ప్రాక్టికల్స్ నిర్వహణలో బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటర్ పరీక్ష ఏర్పాట్లలో విజిలెన్స్ తనిఖీలుంటాయని తెలిపారు. సమావేశంలో మాజీ ఆర్ఐఓలు పరమేశ్వర్‌రెడ్డి, శంకర్‌నాయక్‌తో పాటు డిఇసి మెంబర్స్, డిస్ట్రిక్ బల్క్ ఇన్‌చార్జ్, త్రీమెన్ కమిటీ మెంబర్లతో పాటు ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైయస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సూత్రదారులను సిబిఐ కోర్టులో నిలబెట్టాలి



జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని విడుదల చేస్తున్న సోమిశెట్టి, తదితరులు

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సొంత బాబాయి వైయస్ వివేకానందరెడ్డి హత్యగావించబడిన సమయంలో జగన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి చేసిన యాక్టింగ్‌కు అస్కార్ అవార్డు ఇవ్వోచ్చని బంధువులందరిని, ప్రజలను జగన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి తమ అత్యుత్తమ యాక్టింగ్‌తో నమ్మించారని చంద్రబాబు నాయుడు తమ కుటుంబంపై కక్షకట్టి తమ బాబాయిని హత్యచేయించారని దొంగ ఏడుపులతో ప్రజలను మోసగించారని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైయస్ వివేకానందరెడ్డి హత్య జరిగిన తీరు అనుమానానికి అస్కారం ఇస్తున్న సంఘటనలతో టిడిపి రాష్ట్ర కార్యాలయం వారు పంపినటు వంటి జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని సోమవిశెట్టి విడుదల చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ జగన్ పాదయాత్ర చేసే సమయంలో చంద్రబాబుపై నోటికొచ్చిన అబద్దాలన్ని చెప్పి ప్రజలను నమ్మించాడన్నారు. కోడి కత్తి కేసులో ఉన్న వ్యక్తి మరెవరో కాదు వైసీపీ తరుపున ఎంపిగా పోటిచేసి వ్యక్తే కోడికత్తి కేసును తేల్చకుండా జగన్ సిఎంగా నాలుగు సంవత్సరాలు ఏమిచేస్తున్నాడు. దీనిని బట్టి చుస్తుంటే జగన్ నాటకమాడి సొంత మనిషితో పొడిపించుకొని చంద్రబాబునాయుడు దాడి చేయించాడని నిందలు వేశాడన్నారు. భగవంతుని మీద ప్రమాణం చేసి వైయస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నాకు ప్రమేయం లేదని జగన్ ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శులు నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఎవైఎస్ బాబురాజ్, పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు,కర్నూలు మండల పార్టీ అధ్యక్షులు బుర్రా వెంకటేశ్వర్లు, సయ్యద్ షెక్షా, బషీర్, సోఫీబేగ్, గంగారం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్తచరిత్ర పోస్టర్లను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు సంబంధించిన జగనాసుర రక్తచరిత్ర అనే పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి టీడీపీ నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోను నిజనిజాలు రాష్ట్ర ప్రజలకు తెలుస్తాయన్నారు.ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని,ఈ పుస్తకంలో సాక్ష్యాలను ఎలా చెరిపివేశారు,హత్య వెనుక ఎవరు ఉన్నారు వంటి వివరాలు ఉన్నాయన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికే కోడికత్తి,చివరకు బాబాయిని హత్యచేసి మచ్చలేని మాజీ సీఎం చంద్రబాబు నాయుడి పై ఆరోపణలు చేయడం జరిగిందని నిజాలు నిదానంగా ప్రజలకు తెలుస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,బొబ్బల మద్దిలేటిరెడ్డి,కైప రఘునాథరెడ్డి,నాగేశ్వరరెడ్డి,షేక్షావలి, కామేశ్వరుడు,శంకేశ్వరరెడ్డి,వేములపాడు సర్పంచ్ గుర్రప్ప,శ్రీను,గోపాల్,గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## లోన్‌యాప్ పేరుతో రూ.67 వేలు మోసం - స్పందనలో 52 ఫిర్యాదులు




**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఇండియన్ బుల్స్ అనే కంపెనీ బెంగుళూరు, హైదరాబాద్‌లో అఫీసులున్నాయని రూ. 5 లక్షల వరకు ఇస్తామని నందివర్గం గ్రామానికి చెందిన వెంకటరమణతో ఫోన్ చేయగా ముందుగా సంబంధించిన రిజిస్ట్రేషన్ల ఫీజుల కొరకు రూ.67 వేలు ఫోన్ పే ద్వారా పంపమని చెప్పిన వారు లోన్ ఇవ్వకుండా ఇంకా రూ.37 వేలు నగదు ఇస్తేనే లోన్ మంజూరు చేస్తామని చేయబోగా నన్ను మోసం చేశారని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మా చిన్నాన బాలగంగాధర్‌రెడ్డితో కలిసి నంద్యాల పట్టణం బొమ్మలసత్రంకు చెందిన తెల్లాకుల మద్దిలేటి, తెల్లాకుల సన్నన ఇద్దరు కలిసి మా తండ్రి సంతకాలతో పోర్జరీ డాక్యుమెంటు సృష్టించి మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్నారని భూపనపాడు గ్రామానికి చెందిన సిద్దం సరేష్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నా పనుల కొరకు జెసిబి ప్రొక్లైన్ ఇప్పిస్తానని పలుకూరు గ్రామానికి చెందిన టి రామకృష్ణ రూ.50 వేలు డబ్బు తీసుకొని జెసిబిలు పంపకుండా ఇబ్బందిపెడుతున్నాడని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని గోరుకల్లు గ్రామానికి చెందిన రామ్మోహన్ ఫిర్యాదు చేశారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఫిర్యాదులపై అధికారుల తీసుకున్నచర్యలను ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి సమాచారం అందించాలని అదేశించారు.ప్రతిపోలీస్టేషన్‌లలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన వారు జిల్లా పోలీస్ కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఫిర్యాదు దారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసాలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనప్పుడు తమ ఫిర్యాదుల సమస్యలను వాట్సప్ ద్వారా, ఫోన్ ద్వారా 9154987020కు ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు.

## ప్రభుత్వ భూములు కనిపిస్తే అనుచరులకు ధారదత్తం చేస్తున్న మంత్రి బుగ్గన

**- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి**

**బేతంచెర్ల,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి ఎక్కడ కనిపించినా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనుచరులకు ధారదత్తం చేస్తున్నారని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఆరోపించారు.సోమవారం మండల పరిధిలోని కొమ్మురుకొట్టాల గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ధర్మవరం సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపించినా అనుచరులకు ధారదత్తం చేయడంతోపాటు మైనింగ్ పేరుతో బినామీలను సృష్టించి ఆక్రమిస్తున్నారని ఆయన అన్నారు.కొమ్మురుకొట్టాల గ్రామంలో ఎస్సీలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన ఎకరా,రెండెకరాలు,అరెకరా ప్రభుత్వ భూములను మైనింగ్ పేరుతో ఆర్థికశాఖ మ ంత్రి ఆక్రమించారని ఆరోపించారు.తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీల భూములు ఎవరివి వారికి ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార ్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,మాజీ ఎంపిటిసి జాకీరుల్లా బేగ్,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,ఎస్సీ సెల్ నాయకులు లొద్ద శేఖర్,పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్,ఉన్నం చంద్రశేఖర్,ఆవుల రామకృష్ణ,వెంకటేశ్వరగౌడ్,చింతకాయల విజయ్‌కుమార్,టైలర్ రాముడు, ముల్లా,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం సుబ్బారెడ్డి